పనితీరు మెరుగుపడకపోతే వేటు తప్పదు

- పిఆర్ ఇంజనీర్లపై మండిపడ్డ కలెక్టర్ డా. బీఆర్ అంబేద్కర్
- ఏపిఎంలపైనా తీవ్ర ఆగ్రహం
- నలుగురిపై చర్యలకు ఆదేశం
- ఉపాధిహామీ పనులపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: పంచాయితీ రాజ్ ఇంజనీర్లు, ఉపాధిహామీ ఏపిఎంలు, ఎపిడిలు తమ పనితీరును మెరుగుపర్చుకోకపోతే సస్పెన్షన్ వేటు వేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరించారు. ఇన్నాళ్లూ హెచ్చరికలకే పరిమితం అయ్యామని, ఇకనుంచీ చర్యలు మొదలు పెడుతున్నామని ప్రకటించారు. ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ పనులు, గోకులాలు, పనిదినాల కల్పనపై కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా ఫేజ్1,2,3 పనులపై సమీక్షించారు. అధ్వాన్నంగా పనితీరును కనబరిచిన అధికారులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బొబ్బిలి పిఆర్ ఏఈ సంబంధిత డిఈ, ఇద్దరు ఏపిఎంలకు షోకాజ్ నోటీలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ క్రింద సుమారు 280 కోట్ల విలువైన సిసి, బిటి రోడ్లు, డ్రైన్లు తదితర 2,851 పనులను 3 దశల్లో మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. వీటిలో 1171 పనులను మాత్రమే నేటివరకు పూర్తి చేయడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. మూడు నెలల్లో కేవలం 40 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారని, నిధుల వినియోగం మరింత అధ్వాన్నంగా ఉందని అన్నారు. జిల్లాకు అందుబాటులో ఉన్న రూ.330 కోట్ల రూపాయలను పూర్తిగా వినియోగించుకొని, రోడ్లు కాలువలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతే, వచ్చే ఏడాది నిధులు తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ జిల్లా ప్రజలు నష్టపోకూడదని ఆదేశించారు. వారం వారం లక్ష్యాలను నిర్దేశించి, వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఏఈలుగా ఇన్‌ఛార్జిలు ఉన్నచోట, వారి స్థానంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లను నియమించాలని సూచించారు. పనిదినాల కల్పనలో కూడా జిల్లా వెనుకబడి ఉండటం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రేపటినుంచి ప్రతీ గ్రామంలో ఉపాధి పనులు జరగాల్సిందేనని, ప్రజలకు విస్తృత స్థాయిలో పని కల్పించాలని, వంద రోజుల పని కల్పన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకనుంచీ ఈ పనులపై ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా సమీక్షిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 5వ తేదీలోగా జిల్లాలో మంజూరైన గోకులాలు అన్నీ పూర్తి కావాల్సిందేనని, లేదంటే చర్యలకు సిద్దంగా ఉండాలని ఏపీఎంలకు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నిటినీ రేపు సాయంత్రం లోగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, డ్వామా పిడి ఎస్.శారదాదేవి, ఇతర అధికారులు, ఇంజనీర్లు, ఏపిడిలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

పాపం రైతన్న

- ఒకవైపు ఆలశ్యంగా వరినాట్లు.. మరోవైపు ప్రకృతి ప్రకోపాలు
- పంట చేతికందే సమయంలో ముగుస్తున్న ప్రభుత్వ గడువు
- ప్రతి ఏటా ఎస్.కోట నియోజకవర్గంలో వరి రైతుల కష్టాలు

విశాలాంధ్ర-జామి: జిల్లాలో ప్రస్తుతం అన్ని మండలాలలో వరి పంట పూర్తయి ధాన్యంను మిల్లులకు తరలించేసారు. ధాన్యం తరలించిన రైతులకు దాదాపు ఒక్కరోజు గడువులోగా డబ్బులు కూడా ఖాతాలలో జమ అయ్యాయి. దీంతో అన్ని మండలాలలో రైతులు చాలా ఆనందంగా ఉన్నారు. కానీ ఎస్‌కోట నియోజకవర్గం లోని వరి పంట పండించే రైతులు మాత్రం తమ బాధలను ఎవరికీ చెప్పుకోలేకపోతున్నారు. చేతికి అందిన పంటను అమ్ముకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఇస్తున్న అనేక అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు. కర్ణుని చావుకు అనేక కారణాలు అన్నట్లుగానే ఎస్‌కోట నియోజకవర్గంలోని ధాన్యం అమ్మకాలను సకాలంలో చేసుకోలేని దుస్థితిలో ఐదు మండలాల రైతులు ఉన్నారు.

ఎస్‌కోట నియోజకవర్గంలో ఇతర మండలాలకన్నా 15 రోజులు అనంతరం వరినాట్లు వేస్తారు. దీంతో ఇతర మండలాలకన్నా ధాన్యం సేకరణలో వెనుకబడి ఉంటుంది. ఇదిలా వుండగా ఈ ఏడాది పంట బాగా పండి చేతికందే సమయంలో అకాల వర్షాలు రావడంతో పాటు, వర్షాల అనంతరం మట్టి బురదమయంగా ఉండడంతో మరికొన్ని రోజులు ధాన్యం పంట పొలాలలోనే ఉండిపోయింది. తీరా అంతా సవ్యంగా ఉందనే సమయంలో వరి పొలాలలో వేసిన అపరాలు మొక్కలు నాటడంతో మొక్కలు పాడైపోతాయనే ఆలోచనతో ధాన్యం తరలింపు జరగలేదు. ఈలోగా జిల్లాలో ధాన్యం సేకరణకు ఇచ్చిన లక్ష్యంను ఇతర మండలాలనుంచి అధికారులు సర్దుబాటు చేసేసారు. దీంతో ఎస్‌కోట నియోజకవర్గంలో ప్రస్తుతం 15వేల టన్నుల ధాన్యం నిల్వ ఉండిపోయిందని అంచనా వేస్తున్నారు. ఒక్క జామి మండలంలోని ఐదువేల టన్నుల ధాన్యం ఉందని వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్ చెబుతున్నారు.

ఏం చేస్తారు..!

ప్రస్తుతం జిల్లాలోని అన్ని మిల్లులు తాము ఇచ్చిన బ్యాంకు గ్యారంటీలకు పూర్తిగా ధాన్యంను తీసుకున్నారు. అక్కడక్కడ మిగిలిన బ్యాంకు గ్యారంటీలు ఉన్న మిల్లులకు మాత్రమే పంపించగలగుతున్నారు. అయితే గతంలో ధాన్యం సేకరణ సమయంలో జిల్లాలోని అన్ని మండలాలలకు ఇచ్చిన లక్ష్యం మేరకు ఎస్‌కోట నియోజకవర్గానికి ఇంకా 20వేల టన్నుల వరకు టార్గెట్ ఉంది. కానీ సకాలంలో ధాన్యం పంపించకపోవడంతో ఇతర మండలాలనుంచి ఆ టార్గెట్‌ను చేరుకున్నారు. ప్రస్తుతం ధాన్యం వ్యాపారులు ఎస్‌కోట నియోజకవర్గంలో తిష్టవేసారు. తప్పని పరిస్థితిలో రైతులు వ్యాపారులకు తమ పంటను విక్రయాలు చేసే పరిస్థితి నెలకొంది. ప్రతీ ఏడాది తమ పరిస్థితి ఇంతేనా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ సీఎం యోగి రాజీనామా చేయాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న మహా కుంభమేళాలో జరిగి 20 మంది పైగా మృతిచెందడం మరో 100 మందికి గాయాలయిన సంఘటనపై సిపిఐ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు మృతుల కుటుంబాలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున ప్రగాఢ సంతాపం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న తెలిపారు. ఈ సందర్భంగా కోట అప్పన్న మాట్లాడుతూ మహా కుంభమేళాకు 5వేల రూపాయలు కోట్ల నిధులు కేటాయించిన యోగి ప్రభుత్వం కుంభమేళాలో పాల్గొన్న భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందిందని. అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహించడంపై బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని. మృతి చెందిన వారికి 50 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

పలు కంపెనీలలో 63 మంది ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర-రాజాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి ఎస్ఎస్‌డిసి), జిల్లా ఉపాది కార్యాలయం ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ, రాజాం నందు జాబ్‌మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర రావు మాట్లాడుతూ, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళా కి 178 మంది అభ్యర్థులు అటెండ్ అయ్యారు వీరిలో పలు కంపెనీలకు 63 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు మరొక 12 మంది తదుపరి రౌండ్ కు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబ్ మేళా లో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 15, హెటిరో డ్రగ్స్ 27, హెచ్డిఎఫ్సి 6, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ 8, ఎల్.జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ 7, చొప్పున ఈ సంస్థలు సెలెక్ట్ చేయడం జరిగినది.ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 25,000 వరకు ఇవ్వటం: జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క జాబ్ మేళాలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాజాం ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ బి.భాస్కరరావు, స్కిల్ డెవలప్మెంట్ ప్లాస్మెంట్ అధికారి టి.భాస్కర్, ఎంప్లాయిమెంట్ యుంగ్ ప్రొఫెషనల్ యశ్వంత్ సీడాప్ సిబ్బంది, కళాశాల, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయరాంపురం, ఉద్దవోలు లలో పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో విజయరాంపురం, ఉద్దవోలు గ్రామాలలో డాక్టర్ జె నరేంద్ర కుమార్, డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో 504 సాధారణ చికిత్సలు మరియు 73 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు 19 పశువులకు కృత్రిమ గర్భధారణ, 49 పశువులకు చూడి తనిఖీలు పెద్ద పశువులకు మరియు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. కోళ్లకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 239 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బూరి మధుసూదన్ రావు, ఏచ్చర్ల సునీత, తమ్మిరెడ్డి రమణ తదితరులు నాయకులు గ్రామ పెద్దలు, రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డు పై బీజేపీ పట్టణ అధ్యక్షుడు హర్షం

విశాలాంధ్ర-రాజాం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అవిరళకృషి చేస్తున్న మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల బీజేపీ రాజాం పట్టణ అధ్యక్షులు జొన్నాడ రంజిత్ హర్షం వ్యక్తం చేసారు. అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం మూడు దశాబ్దాలుగా ఆయన పోరాటం చేస్తున్నారన్నారు. మందకృష్ణ సారథ్యంలో దళితులకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయంటూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సత్య డిగ్రీ & పీజీ కళాశాల లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ పీజీ కళాశాలలో గత సంవత్సరం యూనివర్సిటీ పరీక్షలలో, క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 21మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 వేలు రూపాయలు, సర్టిఫికేట్ మెడల్ ను దివ్యశ్రీ మజ్జి రామారావు మరియు మాతృశ్రీ కళా వతమ్మ, దివ్యశ్రీ బొత్స గురునాయుడు మరియు మాతృశ్రీ ఈశ్వరమ్మ దంపతుల మెమోరియల్ స్కాలర్షిప్-2025 ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు.కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్య విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం. శశి భూషణ రావు ఆయన సతీమణి మజ్జి అనురాధ, కుమారులు భార్గవ్ భూషణ్, వివేక్ భూషణ్, గురునాయుడు దంపతులు, రామారావు దంపతుల చిత్ర పటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఝాన్సీ లక్ష్మి చేతులమీదుగా విద్యార్థులకు ప్రతిభా పురస్కా రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అంతా క్రమశిక్షణతో మెలిగి, చదువుపట్ల శ్రద్ధ కనపరుస్తూ, తల్లితండ్రులను గౌరవిస్తూ ఉన్నతమైన జీవితాన్ని పొందాలన్నారు. శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఎక్కువమంది బాగా చదివి వచ్చే విద్యా సంవత్సరంలో ఈ స్కాలర్షిప్‌ను అందుకోవాలని కోరారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులు మాట్లాడుతూ విద్యని, ఉపాధిని అందిస్తున్న సత్య విద్యా సంస్థలకు ఎంతగానో ఋణపడి ఉంటామని, ఈ విధంగా స్కాలర్షిప్ ఇస్తూ మా విద్యార్థులను ప్రోత్సహించటం మాకు ఇంకా స్ఫూర్తిగా వున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి అధ్యక్షతన జరిగింది. అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. .

జంతు సంక్షేమంపై విద్యార్థులకు అవగాహన

పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ గాయత్రి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు బుధవారం మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులకు జంతు సంక్షేమం, జంతు సంరక్షణ చట్టాలు అనే విషయం మీద వక్తృత్వ పోటీలు నిర్వహించబడ్డాయని పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండు, మూడు బహుమతులు, రెండు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువులను హింసించడం సరికాదని, మూగజీవాలైన పశువులను గాయపరచడం, హాని చేయడం, పరిమితికి మించి బరువులు లాగించడం, వృద్ధ పశువులు, అనారోగ్య పాలైన వాటితో పనులు చేయించడం, రవాణాలో అసౌకర్యం, బాధ కలిగించడం సరికాదని ఇలా చేయడం వలన చట్టరీత్యా నేరమని తెలియజేయడమైనది అని తెలిపారు జంతు సంక్షేమం ఎంతో ముఖ్యమైన ప్రాథమిక కర్తవ్యం గా రాజ్యాంగంలోని ఆర్టికల్ ఆర్టికల్ 51ఏ (జి) లోను పొందుపరిచారని తెలియజేస్తూ విద్యార్థులకు జంతు సంరక్షణ కోసం అవగాహన కల్పించడమైందని తెలిపారు. ఈ కార్యక్రమం జంతు సంక్షేమ పక్షోత్స వాలలో భాగంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపాల్ బి.ప్రవీణ, పశు వైద్యశాల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మూలపాడు గిరిజన గ్రామాన్ని సందర్శించిన ఆంధ్ర ఎస్సై సీతారాం

విశాలాంధ్ర-మెంటాడ : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సీతారాం అన్నారు. కొండలింగాలవలస పంచాయతీ లో గల మూలపాడు గిరిజన గ్రామాన్నిబుదవారం ఆంధ్ర ఎస్సై సీతారాం సందర్శించారు. నాటుసారా వినియోగం మరియు తయారు చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యలు రావడంతో పాటు కుటుంబం ఆర్థిక వ్యవస్థ కూడా చిన్న బిన్నమవుతుందని అన్నారు. బాల్య వివాహాలు వలన తల్లుల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణ చేసినా యువత దొంగ చాటుగా గంజాయిను వాడుతున్న చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో తగు జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. యువత మద్యానికి బానిసలు కాకుండా మంచి భవిష్యత్తుకై తగు ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గిరిజన కుటుంబాలకు నిత్యవసర సరుకులు దుప్పట్లు అందజేశారు. గిరిజన యువతకు వాలీబాల్ కిట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యం.పి.టి.సి గుమ్మడి ప్రవీణ్ గుమ్మడి సింహాచలం, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమ పక్షోత్సవాలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు: జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం పశు వైద్యాధి కారులు దినేష్ వంగర, అవినాష్ గడసాం గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు గ్రామాల్లో 230 పశువులకు వైద్య సేవలు,80 పశువులకు గర్భకోశ చికిత్సలు, 80 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇజ్జిరోతు అప్పలనాయుడు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రిన్సిపల్ కేసవ రావు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాథ్స్ సబ్జెక్టు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఫిబ్రవరి 3వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలిపారు. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ లో 55% మార్కులు సాధించిన వారు అర్హులు అని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కళాశాల కార్యాల యంలో దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు.

మహిళా చట్టాలపై విద్యార్థినులకు అవగాహన అవసరం

చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకొని పరీక్షలు రాసేందుకు సిద్ధం కావాలని చీపురుపల్లి డి.ఎస్.పి.ఎస్ రాఘవులు అన్నారు.. బుధవారం ఆయన స్థానిక గాయత్రీ జూనియర్ కళాశాల నందు విద్యార్థుల మహిళా చట్టాల పట్ల అవగాహన పై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం చట్టంలో పొందుపరచబడిన అంశాలను వివరించారు. ఏ విధమైన సమస్య వచ్చినప్పుడు ఏ రకముగా ఎదుర్కొనాలో విద్యార్థినులకు తెలియజేశారు... మహిళల హక్కుల పరిరక్షణకు ఆస్తుల పరిరక్షణకు సామాజికంగా తగిన ప్రాధాన్యత కల్పించేందుకు రాజ్యాంగంలో ఎన్నో రకాల చట్టాలు చేయబడ్డాయని ఆయన అన్నారు.. విద్యార్థులు సమస్యలు తలెత్తినప్పుడు చట్టాలు కనుగుణంగా తమ హక్కులు పరిరక్షణకు పాటుపడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కూడా తగిన సలహాలు సూచనలు ఇచ్చి అవగాహన కల్పిస్తూ మహిళా శక్తిని ముందుకు నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కళాశాలలో చదువుతున్న విద్యార్థుల చిన్న కోసం కూడా చట్టంలో పలు అంశాలు పొందుపరచబడ్డాయి అని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ర్యాగింగ్ యొక్క పాల్పడితే కఠిన చట్టాలు ఉన్నాయని చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కళాశాల విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. గంజాయి వినియోగము సరఫరా రవాణా కఠినమైన నేరాలుగా పరిగణించబడతాయనిఅన్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి సిఐ జి శంకర్రావు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు కళాశాల కరస్పాండెంట్ శివప్రసాద్ రావు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు..

మత్తు పదార్థాల రహిత సమాజానికి కృషి చేయండి : డీఎస్పీ భవ్య రెడ్డి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేక చొరవతో గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై ఏర్పాటైన సంకల్ప రథం బుధవారం బొబ్బిలి లో, బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి పట్టణ సీఐ సతీష్ కుమార్, బొబ్బిలి ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ల ఆధ్వర్యంలో చేపట్టిన సంకల్ప అవగాహన సదస్సు కు విశేష స్పందన లభించింది. సంకల్పం అవగాహన సదస్సు గాయత్రి జూనియర్ కాలేజ్, రాజా డిగ్రీ, పీజీ కాలేజీలో ఏర్పాటుచేశారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు నిర్మూలనపై విద్యార్థులకు డీఎస్పీ భవ్య రెడ్డి అవగాహన కల్పించారు.నేటి యువత గంజాయి మద్యం మత్తుపదార్థాల రహిత సమాజ కోసం కృషి చేయాలని, మత్తు పదార్థాలు గంజాయి మద్యం అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు ని పిలుపునిచ్చారు.

రాష్ట్రపతికి లేఖలు రాసిన అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో కోటగండ్రేడు సెక్టర్లులో అంగన్వాడి కార్యకర్తలు సమావేశం బుధవారం నిర్వహించారు. సమస్యలపై చర్చించి. అనంతరం అంగన్వాడి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హైమావతి,భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్రపతికి లేఖలు రాశారు. 7వ పే కమిషన్ సిఫార్సులు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఆ లేఖలో కోరారు.

బీసి హాస్టల్, పాఠశాలలు సందర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర-భోగాపురం : రావాడ గ్రామంలో బిసి సంక్షేమ బాలుర వసతిగృహం, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లను బుధవారం ఎంపిపి కుమారి అనూష రెడ్డి సందర్శించారు. అక్కడ పిల్లలకు సిద్ధంచేసిన భోజనాలను పరిశీలించారు. బిసి సంక్షేమ బాలుర వసతిగృహంలో వసతులు, సదుపాయాల గురించి అరా తీశారు. విధిగా విద్యార్థులతో చదివించాలని, వారి సందేహాలను తీర్చి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని వార్డన్ లకు సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి బాలింతలకు అందుతున్న వైద్య సదుపాయాలను, పిల్లలు అందిస్తున్న పోష్టికాహార పంపిణీని పర్యవేక్షించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి సూర్యనారాయణ రాజు, మండల అభివృద్ధి అధికారి కె. గాయత్రి, రావాడ గ్రామపంచాయతీ సర్పంచ్ అప్పురుభుక్త పైడినాయుడు, సచివాలయం సిబ్బంది పంచాయతీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు



విశాలాంధ్ర-బాదంగి: మండలం తెంటువలస , పెద్దపల్లి గ్రామాలలో లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు బుధవారం నిర్వహించామని పశు వద్యాధికారి డాక్టర్ ఎం.సతీష్. తెలిపారు. పశు ఆరోగ్య శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్సలు, నట్టల నివారణ మందులు 324 పశువులకు మరియు 102 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగింది ఈ పశు వైద్య శిబిరాన్నినికి సర్పంచ్ తెంటు చిరంజీవ ,సర్పంచ్, ఆవు పొలమ్మ సందర్శించి ఈ పశు వైద్య శిబిరాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు చూడి తనిఖీలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్. విష్ణు, సహాయ సంచాలకులు, బొబ్బిలి, డాక్టర్. ఎం.సతీష్ కుమార్ నాయుడు, పశువైద్యులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అంతటా హెల్మెట్ల వినియోగం తప్పనిసరి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: జిల్లా అంతటా వాహనం నడిపేవారికి హెల్మెట్ల వినియోగం తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. వచ్చే రెండు నెలల్లో పూర్తిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెల్మెట్ల వినియోగం పై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరలో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను ప్రమాదాల రహిత జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇందుకోసం రవాణా, పోలీస్, జాతీయ రహదారుల, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి సౌమ్య లత, రవాణా డిప్యూటీ కమీషనర్ మణి కుమార్ , ఆర్ అండ్ బి ఎస్.ఈ కాంతిమతి, డిఎంహెచ్ఓ డా.రాజ్యాలక్ష్మి, ఆర్.టి.ఓ విమల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో ఆతవ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...

- గత పాలకుల తప్పిదాల వల్లే నిర్లక్ష్యం
- ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆతవ గ్రామానికి చెందిన రోడ్డు నిర్మాణ పనులను 15 రోజుల్లో చేపట్టడం జరుగుతుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. ఆతవ రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ గ్రామస్తులు గత మూడు రోజులుగా ధర్నా చేపట్టిన విషయం విధితమే ఈ మేరకు బుధవారం వేపాడ మండల కేంద్రంనకు విచ్చేస్తుండగా ఆతవ జంక్షన్‌లో చేపట్టిన ధర్నా శిబిరంనకు చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పాలకులు చేసిన తప్పిదాల వల్లే ఈ రోడ్డుకు ఈ దుస్థితి పట్టిందని, ఈ విషయం బాధాకరమని రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సకాలంలో పనులు పూర్తి చేయకపోగా తను చేపట్టిన పనులకు బిల్లు చేయించుకొని తదుపరి బిల్లులు రావని నిర్లక్ష్యం చేయడంతో రోడ్డు రాళ్లమయంగా తేలిపోయిందని అన్నారు. ఈ విషయమై జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో జిల్లా అధికారులతో సంబంధిత కాంట్రాక్టర్ తో చర్చలు జరపడం జరిగిందని అన్నారు. ఇది నెలాఖరు కావడంతో ఫిబ్రవరి 15వ తేదీ నాటికి రోడ్డు పనులు ప్రారంభిస్తామని సంబంధిత కాంట్రాక్టర్ చెప్పడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 15 నాటికి అధికారులు కాంట్రాక్టర్ తో కలిసి గ్రామానికి రావడం జరుగుతుందని ఆమె అన్నారు. కాబట్టి ఆందోళన విరమించి తమ మాటపై గౌరవం ఇవ్వాలని ఈ మేరకు ధర్నా నిలిపి వేయాలని కోరారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ తోసిపుచ్చిన గ్రామస్తులు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టే వరకు ధర్నా చేపట్టడం జరుగుతుందని ఆందోళనకారులు ధర్నాలో కూర్చున్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: అంగన్వాడీలకు ప్రభుత్వం 26 వేల రూపాయలు కనీసం వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు బలసశ్రీను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం సెక్టార్ మీటింగు నిర్వహించారు. ఆరికతోట, రామభద్రపురం, భూ సే య వలస కుచెందిన అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీను మాట్లాడుతూ అంగన్వాడీలను క్రమబద్ధకరించి రాష్ట్రపతికి ప్రభుత్వము లేఖ రాయాలని కోరారు. అలాగే అంగన్వాడీలకు కూడా రాష్ట్రపతి ద్రౌపది మురుముకు క్రమబద్ధకరించాలని లేఖలు రాస్తున్నామని అన్నారు. ఎంత కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాయకులు సత్యవతి అరుణ కళ పాల్గొన్నారు.

భద్రతా ప్రమాదాల పట్ల అవగాహన

- ఆచరణతోనే నియంత్రణ సాధ్యం
- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రహదారి భద్రత ప్రమాణాలు పట్ల అవాహన, ఆచరణతోనే జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించవచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలనిఅధికారులను జిల్లా ఆదేశించారు. జిల్లాలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రహదారి ప్రమాదాలను నియంత్రించుటకు రహదారి భద్రత పట్ల ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, సెల్ ఫోన్లుమాట్లాడుతూ డ్రైవింగు చేయకుండా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను, ప్రమాదాల్లో స్వల్పగాయాలతో ఎలా ప్రాణాలతో సురక్షితంగా భయటపడవచ్చునో ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. హెల్మెట్స్ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో గాలి, దుమ్ము నుండి రక్షించడంతోపాటు, సురక్షిత ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. ఊహించని ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడే రక్షణ రేఖ వంటిదని హెల్మెట్ ధారణ అన్నారు.కావున, ప్రతీ వాహనదారుడు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో నాణ్యత కలిగిన హెల్మెట్స్లు ధరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీసింగు నిర్వహించాలని, వాహన తనిఖీలు చేపట్టి, ప్రజలకు, వాహనదారులకు రహదారి భద్రత, మోటారు వాహన చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. డ్రంకన్ డ్రైవ్ చేసిన వారిపై కఠినంగా వ్యవహరించి, కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలకు రహదారి ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూనే, మరో వైపు ఎం.వి. నిబంధలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఇప్పటికే ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రహదారి ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి, రాత్రి సమయాల్లో వాహనదారులకు కనిపించే విధంగా వాటిపై రేడియం స్టిక్కర్లు అతికించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. హెల్మెట్స్ ధరించని వారిపై 2024వ సంవత్సరంలో 60, 392 మందిపై ఎం.వి.చలానాలను విధించామన్నారు.

ఉపాధ్యాయులపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

బహుజన ఉపాధ్యాయ సంఘం

విశాలాంధ్ర-రాజాం: గుంటూరు జిల్లా తెనాలి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రధానోపాధ్యాయుల అనుమతితో టీచర్లు సెలవు పెడితే షోకాజ్ నోటీసులు జారీచేయడాన్ని విజయనగరం జిల్లా రాజాం బహుజన ఉపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి షోకాజ్ నోటీసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల ఉద్యమాలు, పోరాటాల ద్వారా ప్రభుత్వం కల్పించిన సెలవులు నిబంధనల మేరకు పెట్టుకునే హక్కు లేదా ?...అని బిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడివాడ సూర్యనారాయణ, పాండ్రంకి శ్రీనివాసరావు లు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. తెనాలిలో ఎన్ ఎస్ ఎస్ ఎం ఉన్నత పాఠశాలను సందర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్ ఉపాధ్యాయుల హాజరు పట్టిని పరిశీలించి మొత్తం 24 మంది ఉపాధ్యాయులకు గాను ఎనిమిది మంది అనారోగ్యం, అత్యవసర కారణాలతో నిబంధనల మేరకు సెలవులు పెడితే ప్రధానోపాధ్యాయురాలిని అందరి ముందు ఎలా అనుమతి ఇచ్చారని దబాయించడం, వీడియో తీసి వైరల్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మంత్రి నాదెండ్ల ఉపాధ్యాయులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న జీవో ప్రకారం ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు మంజూరు చేస్తారని, 50% మించకుండా సెలవులను వినియోగించుకునే అవకాశం ఉపాధ్యాయులకు ఉందన్నారు. నిబంధనల ప్రకారమే పాఠశాలలో సెలవులు ఇచ్చినప్పటికీ ప్రధానోపాధ్యాయురాలిపై దుర్భాషలాడుతూ కించపరుస్తూ మాట్లాడడం సరికాదని వారు ఖండించారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన..

జూనియర్ వెటర్నరీ అధికారి

విశాలాంధ్ర-మెంటాడ: మండల పరిధిలోని గుర్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణలో విశేష స్పందన రావడం జరిగిందని పశుసంవర్ధక శాఖ జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో దూడలు, పెద్ద పశువులలో నట్టాల నివారణ, గొర్రెలలో, మేకలలో డి వార్మింగ్, పశువులలో గర్భకోశ వ్యాధులు, తదితరులు వాటికి చికిత్సను నిర్వహించి వాటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగిందని తెలిపారు. పశువుల పట్ల ఆరోగ్య విషయంలో పెంపకం దారులు నిర్లక్ష్యం విడనాడి ఎప్పటికప్పుడు స్థానిక పశువుల ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందిస్తే చక్కటి ఆరోగ్యాన్ని పశువులు పొందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు శరకాన రాము నాయుడు, గ్రామ పెద్దలు , పాడి రైతులు , సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్స్ ధనుంజయ్, శాంతి, సునీత, రూప, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ జిల్లాగా విజయనగరం గుర్తింపు

డిపిఎం ఆనందరావు

విశాలాంధ్ర-వేపాడ : విజయనగరం జిల్లాను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా ప్రభుత్వం గుర్తించిందని ప్రాజెక్టు మేనేజర్ ఆనంద రావు అన్నారు.వేపాడ మండలంలోని బోద్దాం, వీలుపార్తి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న రైతులతో సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన విజయనగరం జిల్లాను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా గుర్తించడం జరిగిందన్నారు.మన జిల్లాలో రైతులంతా కూడా ప్రకృతి వ్యవసాయ సాగులు చేయడం కోసం ముందుకు రావాలన్నారు.రైతులకు అధిక పెట్టుబడును తగ్గించుకొని అధిక ఆదాయం, నాణ్యతమైన పంటను నాణ్యతమైన ఆహారాన్ని తీసుకునే దిశగా ప్రకృతి వ్యవసాయం విభాగం పని చేస్తుందని ఆయన ఈ సమావేశంలో రైతులు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్క రైతు కూడా తన సాగు చేస్తున్న పంటలో ఎటువంటి రసాయనిక ఎరువులు గాని పురుగు మందులు గాని వినియోగించుకున్న సహజ సిద్ధంగా దొరికే కషాయాలు, ఘనజీవామృతం, ద్రవజీవామృతం వినియోగించాలని రైతులకి సూచనలు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించడం వలన రసాయనిక ఎరువులు గాని, పురుగు మందులు గాని వినియోగించుకున్న కషాయాన్ని వినియోగించి సాగు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. డిపిఎం ఆనందరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులందరూ కూడా పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేసి ప్రతి ఒక్క రైతు కూడా తనకున్న మొత్తం భూమిని విత్తల నుండి విత్తనం వరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని ఇలా చేసినట్లయితే మార్కెట్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తికి అధిక డిమాండ్ ఉందని దీనివలన రైతు అధిక ఆదాయం పొందవచ్చునని ఆయన రైతులకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు శానపతి లీలా అప్పారావు ఎర్ర సత్యవతి, ఎంపీటీసీ పిల్ల లక్ష్మి, సి ఎస్ ఏ కోఆర్డినేటర్ పసల వెంకటరావు , మాజీ ఎంపిటిసి జగ్గారావు, మాజీ సర్పంచ్ జె ఈశ్వర రావు , వరప్రసాద్ ఏ ఇ ఓ రమేష్ ఎం టి ఏల్ వసంత,వి ఏ ఏ ఎస్ జ్యోతిబీ ప్రసాద్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోండి

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వై.వి రమణ

విశాలాంధ్ర-గుర్ల: ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్న ఉచిత పశు ఆరోగ్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వై. వి రమణ అన్నారు. బుధవారం మండలంలో గరికివలస గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పాడి రైతులకు నటల నివారణ మందులు, సూలు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగాణాభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి డా. రాధ కృష్ణ, గుర్ల ఎ.డి. డా.రమణాచలం, పశువైద్య సిబ్బంది, సర్పంచ్ సన్యాసిఅమ్మ గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ, ఈ పంట నమోదు చేసుకోవాలి

వ్యవసాయ అధికారి శిరీష

విశాలాంధ్ర-బాడంగి: రైతులంతా ఈకేవైసీ ఈఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి శిరీష మండలం భీమవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రైతులందరూ రబి లోవేసుకున్న పంట లకు ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు, వేసవి నువ్వులు మరియు మొక్కజొన్న లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతి గురించి వివరించడం జరిగింది. వరి నారు పరిశీలించి, జింక్ లోపం సవరించడానికి రెండు గ్రాములు జింక్ సల్ఫేట్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయవలసిందిగా కోరారు మరియు నారు తీసే వారం రోజులు ముందు కార్బోఫురాన్ 3 గులుకులు ఒక కేజీ వేసుకున్నట్లయితే ప్రధాన పొలం లో పీక పురుగు రాకుండా అరికట్ట వచ్చు అని తెలిపారు. నేషనల్ పెస్ట్ సర్విలేన్స్ సిస్టమ్) ఫోన్ ఉన్న రైతులు కు ఏ విధముగా పంట లో పురుగు మరియు తెగుళ్ళు ను గుర్తించి , వాటి యాజమాన్య%శీ% పద్ధతులు తెలుసుకో వచ్చు అన్నారు.

ప్రధానోపాధ్యాయుల సంఘం ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కి మద్దతు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాతూరి వెంకటరమణ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశము విశాఖపట్నంలో జరిగింది. ఈ సమావేశంలో త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశం పై విస్తృతమైన చర్చ జరిగిన మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేయుచున్న ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కి ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం పూర్తి మద్దతును ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సంఘం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వైవిఎస్ వేణుగోపాల్ అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పివి రమణ,వి. శ్రీనివాసరావు ఉత్తరాంధ్ర జిల్లాల ఉమ్మడి జిల్లాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు. తనకు మద్దతు ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘానికి వి రఘువర్మ ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ (257)రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగానికి ఉపాధ్యక్షుడిగా బోనంగి

విశాలాంధ్ర-తెర్లాం : మండలం ఎన్.బూర్జివలస గ్రామానికి చెందిన బోనంగి తిరుపతిరావు రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగానికి ఉపాధ్య క్షులుగా నియమించబడ్డారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు శ్రీ.పిసిని చంద్రమోహన్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం వల్ల తనకు గౌరవం బాధ్యత పెరిగిందనియు, రాష్ట్రంలో ఉన్న తూర్పు కాపుల అభివృద్ధికి & అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగ ఉపాధ్యక్షులు బోనంగి తిరుపతిరావు ఒక ప్రకటనలో విలేకరులతో తెలియజేశారు.

ఎంపీడీవో ఆధార్ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలం లోని బొద్దాంలో ఏర్పాటైన స్పెషల్ ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఓ వావిలపల్లి. శ్రీనివాసరావు పరిశీలించారు. 0-6 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లల కోసం ఈ కేంద్రం ను ఏర్పాటు చేసామన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న కేటిల్ట్ ను పరిశీలించారు.

స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పోస్టు భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

ఫిబ్రవరి 15లోగా దరఖాస్తులు పంపించాలి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం జ్యుడిషియల్ జిల్లా పరిధిలో రెండో తరగతి స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పోస్టు భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా జడ్జి బి.సాయికళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెలకు రూ.45,000 పారితోషికంగా చెల్లిస్తారని, రూ.5000 రవాణాభత్యం కింద చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ఏ.పి.న్యాయసేవల విభాగంలో ఏదైనా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేసినవారు, ఏ.పి.జ్యుడిషియల్ మినిస్టీరియల్ విభాగంలో సూపరింటెండెంట్ కు తక్కువ కాకుండా పదవిలో పనిచేసి న్యాయశాస్త్రంలో డిగ్రీ కలిగి వున్నవారు, ఏ.పి.హైకోర్టులో సెక్షన్ ఆఫీసర్ ఆపైస్థాయి పదవిలో చేసినవారు, గతంలో న్యాయవాదిగా కనీసం ఐదేళ్ల ప్రాక్టీసు చేసి ప్రస్తుతం బార్ కౌన్సిల్ లో సభ్యత్వం లేనివారు, లా డిగ్రీ కలిగివున్న రిటైర్డ్ గెజిటెడ్ అధికారులు కనీసం మూడేళ్లపాటు మెజిస్టీరియల్ అధికారాలు వినియోగించి వున్నట్లయితే అర్హులని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన న్యాయాధికారులకు ఎంపికలో ప్రాధాన్యత వుంటుందన్నారు. న్యాయవాద వృత్తిలో కనీసం ఐదేళ్ల అనుభవం కలిగిన, ప్రస్తుతం ప్రాక్టీసులో లేని న్యాయవాదులు 45 సంవత్సరాలకు పైబడి వయస్సు కలిగి వుండాలని, రిటైరైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే 65 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అయితే 65 ఏళ్లు పూర్తికావడానికి ఏడాదిన్నర సమయం వున్నవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న వారు, రాష్ట్ర, స్థానిక సంస్థల్లో సభ్యులుగా వున్నవారు, రాష్ట్ర శాసనసభ లేదా మండలి, పార్లమెంటు సభ్యులుగా వున్నవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉద్యోగం చేస్తూ శిక్షకు గురై తొలగించబడినవారు, ఏదైనా న్యాయస్థానం ద్వారా శిక్ష విధింపబడినవారు ఈ పోస్టుకు దరఖాస్తు చేసేందుకు అనర్హులని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు జనన ధృవపత్రం, విద్యార్హతలకు సంబంధించిన ధృవపత్రాలు, ఐ.పి.సి, సి.ఆర్.పి.సి. టెస్టుల ఉత్తీర్ణతకు సంబంధించిన ధృవపత్రాలు, పెన్షన్ చెల్లింపు ఆర్డర్, గెజిటెడ్ అధికారిగా పనిచేసిన సమయంలో మేజిస్టీరియల్ అధికారాలను ఉపయోగించినట్టు ఆధారాలు, న్యాయవాదులైతే బార్లో ఎక్కడా ప్రాక్టీసు చేయడంలేదని ధృవపత్రంతోపాటు, గతంలో ఐదేళ్ళ న్యాయవాద వృత్తిలో కొనసాగినట్టు ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. పేరు, తండ్రిపేరు, అడ్రసు, విద్యార్హతలు, పుట్టినతేదీ, రిటైరైన తేదీ, గతంలో ఏపోస్టులో పనిచేశారు, దరఖాస్తు చేస్తున్న పోస్టు పేరు, పదవీ విరమణ చేసే సమయానికి ఏ పదవి నిర్వహించారనే పూర్తి సమాచారంతో దరఖాస్తులను ఫిబ్రవరి 15వ తేదీలోగా జిల్లా జడ్జి, జిల్లా న్యాయస్థానాల సముదాయం, పూల్బాగ్, విజయనగరంకు పంపించాలని కోరారు.

మొక్కజొన్న పంట కు కత్తెర పురుగు నివారణా చర్యలు

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారి కన్నబాబు

విశాలాంధ్ర-వంగర : మొక్క జొన్న కు కత్తెరపురుగు నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి తట్టుకోట కన్న బాబు సూచించారు. మంగళవారం మండలంలో మద్దువలస, అరసాడ గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం ను నిర్వహించారు. ముందుగా మొక్కజొన్న పంట చేలను రైతులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆ గ్రామాల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటుచేసి మొక్కజొన్న పంట సాగు విధానం,ప్రస్తుతం మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు ఉండటంతో వాటి నివారణ చర్యలు చేపట్టే విధానాన్ని రైతులకు ఆయన వివరించారు. మొక్కజొన్నలో మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడి సాధించే వచ్చని తెలియజేశారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటలో ఆశిస్తున్న కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణంలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పద్మజ, పావని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాసాలలో 'వ్యవసాయ ఉత్పత్తుల విలువ' అనే అంశంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో ఉన్న సీతం కళాశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జాతీయ స్టార్టప్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తో వ్యవసాయ ఉత్పత్తుల మరియు కొనుగోలు విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దీక్షా మహిళా సంక్షేమ సంఘం సీఈవో ఎల్.శాంతి, జాతీయ స్టార్టప్ డే దినోత్సవం సందర్భంగా మార్కెట్లో తమ ఉత్పత్తులను మంచి ధరలకు విక్రయించడానికి ఆమె రైతులకు ఎలా సహాయం చేసారో, ఆమె తన స్వస్థలంలో రైతు క్లబ్లను ఎలా ప్రారంభించి, 900 మంది రైతులకు తమ ఉత్పత్తులను మార్కెట్లో విక్రయించడానికి ఆమె ఎలా సహాయపడ్డారో అనే విషయాల పై వివరణ ఇస్తూ నేటి యువత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ఎం. శశిభూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను మరియు నేటి టెక్నాలజీ నీ ఉపయోగించుకొని వ్యవసాయం లో లాభాలు ఎలా పొందొచ్చని వివరించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ సరైన అవగాహన తో వ్యవసాయం చేయడం వలన మంచి ఫలితాలు, ఆదాయం పొందవచ్చని తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మెనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డాక్టర్ ఎస్ .వరూధిని మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల యొక్క ప్రాముఖ్యతను, వివిధ వ్యూహాలతో ఉత్పత్తులను ఎలా మార్కెట్ చేయవచ్చో వివరించారు. ఈ సెషన్కు డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు మరియు జాతీయ గీతాలాపన తో ముగించారు.

పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర ముహూర్తపురాట

విశాలాంధ్ర-రాజాం: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత రాజాం శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 99 వ జాతర మహోత్సవాలకు సంబంధించి ఫిబ్రవరి నెల 5వ తేదీ బుధవారం ఉదయం 9.09 గంటలకు ముహూర్తపురాట వేసేందుకు అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ నిర్ణయించినట్టు ఈవో.బి.వి. మాధవరావు తెలిపారు. ఉత్సవాలు మార్చి నెల 9, 10, 11 తేదీల్లో జరుగుతాయి.

హోరా హోరీగా సాగిన ఎడ్ల పరుగు పందెం



విశాలాంధ్ర-వేపాద : మండల కేంద్రం వేపాడ లో రెండవ రోజు బుధ వారం గ్రామ దేవతలు పరదేశమ్మ ముత్యాలమ్మ తల్లుల తీర్థం మహోత్సవం ఘనంగా జరిగింది.అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు పందెం హోరా హోరీగా సాగింది. ఎడ్ల పరుగు పందెంలో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అంద జేశారు. అలాగే రాత్రి 9గంటల నుండి ఏర్పాటుచేసిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం యువతను ఆకర్షించుకుంది.ఈ తీర్థ మహో త్సవం సందర్భంగా ఏ విధమైన సంఘటనలు చోటు చేసుకోకుండా వల్లంపూడి ఎస్సై తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెప్సీ కూల్డ్రింక్ లో పురుగులు ..

శ్రీనివాస థియేటర్ కాంటీన్ లో పెప్సీ కూల్ డ్రింక్ లో పురుగులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: స్థానిక శ్రీనివాస థియేటర్ మంగళవారం నాడు రాత్రి 6:00 షో సినిమాకి పట్టణానికి చెందిన గందవరపు సతీష్ తన భార్య కుటుంబసభ్యులతో సినిమాకు వెళ్లి విశ్రాంతి సమయంలో క్యాంటీన్లో పెప్సీ కూల్ డ్రింక్ కొని కుటుంబ సభ్యులు త్రాగగా అందులో పురుగులు గమనించిన సతీష్. పురుగులు వున్న డ్రింక్స్ అమ్ముతున్నారు ఏంటీ అని. ఇవి మా పిల్లలు మేము త్రాగమని ఇప్పుడు మాకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే మేము ఏం చేయాలని క్యాంటీన్లో వారిని యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే దానికి పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో సతీష్ స్థానిక పోలీస్, తహసీల్దార్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు. ఫిర్యాదు చేశారు. దీనిపై బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారి నాగుర్ మీరా శ్రీనివాస థియేటర్ వద్దకు వచ్చి క్యాంటీను తనిఖీ చేయగా నాసిరకం కూల్ డ్రింక్ లను కనుగొన్నారు, బాటిల్స్ వేరే అందులో ఉన్న డ్రింక్ వేరేగా ఉండడంతో వాటిని కూడా సీజ్ చేసి పరీక్షా నిమిత్తం తీసుకెళ్లారు. క్యాంటీన్ కు సంబంధించి ఎటువంటి ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు లేవని థియేటర్ యాజమాన్యం సరైన సమాధాన ఇవ్వకపోడంతో శ్రీనివాస థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు అనంతరం పట్టణంలోని పలు దుకాణాలు హోటల్స్ తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా ఫుడ్ సేఫ్టీ లైసెన్సు లేకుండా ఆహార పదార్థాలు అమ్మకాలు చేస్తే వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. .

రోడ్డుపైనే వ్యాపార బోర్డులు... వాహనదారుల ఇక్కట్లు

విశాలాంధ్ర-రాజాం : వ్యాపారాల అమ్మకాలు కోసం రోడ్ల మధ్యలో ప్రచారాలు బోర్డ్స్. ఇదేంటి అని అడిగితే ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అంటూ అడిగేవారిపై దుర్భషాలు., రోడ్లు మరమ్మాతులతో ప్రయాణం కష్టం అవుతున్న తరుణంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు జరిగితే మాకేంటి మా వ్యాపారం మాదే అన్నట్టు వ్యాపారుల తీరు ఉంది. ఇలా రోడ్డు మీద వ్యాపార బోర్డులు పెట్టే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

జాతీయ స్కాట్ మేళాకు కుమరాం పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-జామి:తమిళనాడులోని తిరుచ్చిలో వారం రోజుల పాటు జరగనున్న జాతీయ స్థాయిస్కాట్ మేళాకు జామిమండలంలోని కుమ రాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఎన్నికయ్యారని పాఠశాల స్కాట్ టీచర్ గుండాల శ్రీనివాసరావు తెలిపారు. భారత్ స్కౌట్స్అండ్గైడ్స్ డైమండ్ జూబ్లీ జంబోరీకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి పి.చిన్నంనాయుడు పాఠశాలకు చెందిన పి.హేమంత్కుమార్, ఎస్.భరత్, జె.యశ్వంత్లు ఎంపికైనట్లుగా ప్రకటించారన్నారు. విద్యార్థుల ఎంపికపై హెచ్ఎం సిహెచ్. పద్మావతి తదితరులు అభినందించారు.

భీమసింగి, శాసనాపల్లిలలో పశువైద్యశిబిరాలు

పరిశీలించిన రాష్ట్ర ప్రత్యేక అధికారి చిన్నయ్య

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి, శాసనాపల్లి గ్రామాలలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలనుబుధవారం నిర్వహించారు. భీమసింగిలో డా. నరేష్కుమార్, శాసనాపల్లిలో డా. అవనాపు అప్పలనాయుడుల ఆధ్వర్యంలో శిబిరాలను నిర్వహించారు. భీమసింగిలో జరుగుతున్న శిబిరానికి రాష్ట్ర పశువైద్యశిబిరాల జిల్లా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ఆర్.చిన్నయ్య హాజరై పర్యవేక్షించారు. రైతులకు పశుసంవర్ధకశాఖ అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఆయనతోపాటు విజయనగరం పోలిక్లినిక్ డిప్యూటీ డైరక్టర్ డా. మహాలక్ష్మి, భీమ సింగి సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి, ఎంపిటిసి దనియాల పైడిరాజు, ఉపసర్పంచ్ జొన్నాడ శ్రీనివాసరావు, శాసనా పల్లిలో సర్పంచ్ బసవ వెంకటఅప్పారావు, ఆకిరి వెంకటఅప్పారావులు హాజరయ్యారు. ఈశిబిరాలలలో వందలాది పశు వులకు నట్టల నివారణ మందులను వేయడం జరిగింది.